క్లుప్తంగా

'డబుల్' లబ్ధిదారుల ఆందోళన



దంతాలపల్లి: ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు డబుల్ బెడ్రూం లబ్ధిదారుల ఆందోళన ఎదురైంది. ప్రచారంలో భాగంగా గురువారం రెడ్యానాయక్ గున్నెపల్లికి చేరుకోగా.. డబుల్ ఇళ్ల నిర్మాణం ఎప్పటికి పూర్తిచేస్తారని లబ్ధిదారులు ఆందోళనలు చేపట్టారు. నాలుగు సంవత్సరాల క్రితం రెండు పడుక గదుల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే డబ్బులు సరిపోవని ఒక ఇంటికి రూ.1.30లక్షలు తిరిగి ఇచ్చిన 4 సంవత్సరాల నుంచి వేచిఉన్నామని తెలిపారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేయకుండా ఓట్లు అడగడానికి ఎలా వచ్చారని ప్రశ్నించారు.

పరామర్శ

గంగారం : మండలంలోని కామరం గ్రామానికి చెందిన పెనక శంకర్‌రావు ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని ములుగు ఎమ్మెల్యే సీతక్క కోడలు కుసుమాంజలి గురువారం పరామర్శించారు. ఎంపీపీ సువర్ణపాక సరోజన, జగ్గారావు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెనుక పురుషోత్తం, కమలసహన్, సర్పంచ్‌లు సారలక్ష్మీకాంతరావు, ఇర్ప పులక్క, పెనక భారతి, మల్లెల రణదీర్, తదితరులు పాల్గొన్నారు.

జీపీ ట్యాంకర్ బోల్తా..



చిన్నగూడూరు: మండల కేంద్రంలోని దాశరథి ప్రాంగణంలో గ్రామపంచాయతీ ట్యాంకర్ బోల్తా పడింది. ట్యాంకర్‌లో నీళ్లు నింపుకుని వస్తుండగా దాశరథి ప్రాంగణం మూలమలుపు వద్ద ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. అప్రమత్తమైన డ్రైవర్, జీపీ సిబ్బంది పక్కకు దూకి తప్పించుకున్నారు. రద్దీగా ఉండే ప్రదేశంలో ట్రాక్టర్ బోల్తా పడడంతో గ్రామస్తులు ఆందోళన చెందారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. స్థానికుల సాయంతో ట్రాక్టర్‌ను గ్రామపంచాయతీకి తరలించారు.

రాజకీయాల్లో మహిళా శక్తిని చాటాలి



మరిపెడ రూరల్: మహిళలు నేటి రాజకీయాల్లో శక్తిని చాటాలని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ నియోజక వర్గ యువజన నాయకుడు డీఎస్ రవిచంద్ర అన్నారు. గురువారం చిన్నగూడూరు మండలం జయ్యారం గ్రామానికి చెందిన మహిళలు, నర్సింహులపేట మండలం కౌసల్యాదేవిపల్లి గ్రామానికి చెందిన యువకులు ఎల్లంపేటలో రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీతోనే మహిళలకు రాజకీయాల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు.

ఇద్దరికి గాయాలు

కేసముద్రం: రోడ్డుపై ఆగిఉన్న లారీని ప్రమాదవశాత్తు ఆటో ఢీకొట్టిన సంఘటన మండలంలోని పెనుగొండ గ్రామ క్రాస్‌రోడ్డు వద్ద గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఉప్పరపల్లికి చెందిన ఆటోడ్రైవర్ మల్లయ్య ఆటో నడుపుకుంటూ మానుకోటకు బయలుదేరాడు. ఇదే ఆటోలో ఉప్పరపల్లికి చెందిన యాకుబ్‌తోపాటు, మరికొందరు ఎక్కారు. ఈ క్రమంలో పెనుగొండ క్రాస్‌రోడ్డు వద్ద నిలిపిన లారీని గమనించక ఆటో ఢీకొట్టింది. దీంతో మల్లయ్య, యాకుబ్‌కు తీవ్రగాయాలు కాగా మరో నలుగురికి స్వల్పగాయాలయ్యాయి. గాయపడిన వారిని మానుకోట జిల్లా ఆస్పత్రికి తరలించారు.

'బీఆర్‌ఎస్, బీజేపీని ఓడించండి'

కేసముద్రం: బీఆర్‌ఎస్, బీజేపీని ప్రజలు ఓడించాలని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర నాయకులు కే.గోవర్దన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ అధ్యక్షతన ఎన్నికల జనరల్‌బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మానుకోట నియోజకవర్గం సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ అభ్యర్థి బట్టు భిన్నమ్మను గెలిపించాలన్నారు. వెంకన్న, ఐలయ్య, నాగేశ్వర్‌రావు, బాబు, లింగయ్య, హనుమంతు, అంజయ్య స్వరూప పాల్గొన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ప్రజలు ఓడించాలని సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు.

నల్లబెల్లం స్వాధీనం

మహబూబాబాద్ రూరల్ : ఎన్నికల తనిఖీల్లో భాగంగా మహబూబాబాద్ మండలంలో తనిఖీలు చేపట్టగా దర్గా తండా గ్రామంలో మాలోత్ బాలు ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఎనభై కిలోల నల్ల బెల్లం, పది కిలోల పటిక, రెండు వందల లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకున్నామని రూరల్ ఎస్సై బి.రాంచరణ్ గురువారం తెలిపారు. బాలుపై కేసు నమోదు చేశామన్నారు. తనిఖీల్లో రూరల్ రెండో ఎస్సై కుమారస్వామి, పీసీలు బాలరాజు, సోమమల్లు, విజయ్ పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం

డోర్నకల్: మండలంలోని పెరుమాళ్లసంకీస గ్రామంలో డోర్నకల్ పోలీసులు గురువారం బెల్టుషాపుపై దాడి నిర్వహించి మద్యం సీసాలు స్వాధీనపర్చుకున్నారు. ఎస్సై ఝాన్సీ తెలిపిన వివరాల ప్రకారం.. బెల్టుషాపులో తనిఖీలు నిర్వహించి రూ.మూడు వేల విలువ చేసే మద్యం సీసాలను స్వాధీనపర్చుకుని షాపు నిర్వాహకుడు వెంకటేష్‌పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు .



మహబూబాబాద్ రూరల్: వివరాలు వెల్లడిస్తున్న రూరల్ ఎస్సై రాంచరణ్

ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

గార్ల: ప్రజలు ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరుతూ గురువారం మండలంలోని బుద్దారం పంచాయతీలో కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు నిర్వహించినట్లు ఎస్సై బానోత్ వెంకన్న తెలిపారు. ప్రజలు ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా ఓటుహక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రలోభాలకు గురికావద్దనే ఉద్దేశ్యం తోనే గ్రామాల్లో మద్యం బెల్ట్‌షాపులను మూసివేశామని, తండాల్లో గుడంబాను నివారించామని పేర్కొన్నారు. కవాతులో కేంద్ర బలగాలతో పాటు హెడ్ కానిస్టేబుల్ బాలకృష్ణ, కానిస్టేబుళ్లు మంగీలాల్, శ్రీనివాస్, రాము, భద్రు, తదితరులు పాల్గొన్నారు.



కవాతు నిర్వహిస్తున్న ఎస్సై, కేంద్ర బలగాలు

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

తొర్రూరు: వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమారపు ఐలయ్య, జాతీయ కార్యవర్గ సభ్యుడు వెల్తూరి దిలీప్‌లు అన్నారు. ఈ నెల 11న హైదరాబాద్‌లో ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో జరిగే మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రాలను గురువారం డివిజన్ కేంద్రంలో ఎంఈఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఆర్‌పీఎస్ సభకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, ఈ సభలో వర్గీకరణపై స్పష్టమైన ప్రకటన చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ ప్రతినిధులు తాటికాయల సురేందర్, కుంటకొమ్ము భిక్షపతి, ఈదురు రమేష్, కుమార్, మల్లిక్ పాల్గొన్నారు.

'పెరిగిపోతున్న నిరుద్యోగం, పేదరికం'

నెహ్రూసెంటర్: దేశంలో రోజు రోజుకూ నిరుద్యోగంతో పాటు పేదరికం పెరుగుతుందని సీపీఐ(ఎంఎల్) పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి భూతం వీరయ్య, ఏఐఎఫ్‌యూ రాష్ట్ర కార్యదర్శి పణి వెంకటేశం అన్నారు. అమరుల వర్ధంతి సభల్లో భాగంగా చంద్ర పుల్లారెడ్డి 39వ వర్ధంతి జిల్లా కేంద్రంలోని భూపతన్న కాలనీలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలోని సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేలా పాలక ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వాలు నిరుద్యోగులు పెరిగిపోతున్నా ఉద్యోగాలు కల్పించకుండా కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. పాలక పార్టీలు గతంలో ఇచ్చిన హామీలను విస్మరించి కొత్త హామీలతో ప్రజలను మోసం చేసేందుకు ముందుకొస్తున్నాయని అన్నారు. వెంకన్న, యాకయ్య, యమున పాల్గొన్నారు.

ఏబీఎస్‌ఎఫ్ ఆవిర్భావ వేడుకలు

నర్సింపేట : పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో గురువారం అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఏబీఎస్‌ఎఫ్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ.. ఏబీఎస్‌ఎఫ్ 19సంవత్సరాలుగా విద్యారంగ సమస్యలపై పోరాటంతో పాటు, సామాజిక అణచివేతలపై ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. భవిష్యత్‌లో ఎదురయ్యే సమస్యలపై ముందుండి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిద్దు, ప్రశాంత్, వినయ్, నరేందర్, రాజ్‌కుమార్, రఘు, రామకృష్ణ, ప్రసాద్, రాకేష్, రమేశ్, మురళి, శీను పాల్గొన్నారు.



ఏబీఎస్‌ఎఫ్ ఆవిర్భావ వేడుకల్లో నాయకులు

కార్మికుల కుటుంబసభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించాలి

నెహ్రూసెంటర్: లేబర్ కార్డు కలిగి ఉన్న కార్మికులతోపాటు కార్మికులపై ఆధారపడిన కుటుంబసభ్యులకు వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శంకర్ గురువారం అన్నారు. ఈ సందర్భంగా మంద శంకర్ మాట్లాడుతూ.. లేబర్ కార్డు కలిగిన కార్మికులకు ఆరోగ్య పరీక్షలు గతేడాది ఉచితంగా ప్రభుత్వం, కార్మిక శాఖ నిర్వహించిందన్నారు. కార్డు కలిగిన వారికే కాకుండా వారిపై ఆధారపడిన కార్మికుల కుటుంబ సభ్యులకు కూడా ఉచితంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. 55 సంవత్సరాలు పైబడిన కార్మికులకు పింఛన్ ఇవ్వాలని, కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేసి నిధుల కేటాయించాలని కోరారు.

ఆలయంలో నాయకుల పూజలు

మరిపెడ: మరిపెడ మాకుల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మహిళా ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. డోర్నకల్ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా డీఎస్ రెడ్యానాయక్ గెలవాలని ఆకాంక్షించారు. మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీ గుడిపుడి మంజుల నవీన్, మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూరరవికుమార్, ఎంపీపీ అరుణారాంబాబు, జెడ్పీటీసీ శారదరవీందర్, నిత్య పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న మహిళలు

కార్యకర్తల సమావేశం

మరిపెడ రూరల్: డోర్నకల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత అన్నారు. మరిపెడ మండలం తానంచర్లలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు.సమావేశంలో నాయకులు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, ఎంపీపీ గుగులోతో అరుణరాంబాబు, జెడ్పీటీసీ తేజావత్ శారదరవీందర్‌నాయక్ స్థానిక సర్పంచ్ శ్వేతముఖేష్, ఎంపీటీసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మా పార్టీ అభ్యర్థినే గెలిపించండి

సాక్షి నెట్‌వర్క్: వివిధ రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఈక్రమంలో నెల్లికుదురు, కేసముద్రం మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళి నాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కురవి మండలంలో కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు నారాయణ రాజేందర్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

బీఆర్‌ఎస్ ప్రచారం..

దంతాలపల్లి మండలంలో గురువారం బీఆర్‌ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్ ప్రచారం చేశారు. డోర్నకల్ మండలంలో రెడ్యానాయక్‌ను గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కురవి మండలంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్‌రెడ్యానాయక్‌ను గెలిపించాలని గురువారం ప్రచారం నిర్వహించారు.

పత్తి ఏరుతూ ప్రచారం..

మరిపెడ మండలం ఎల్లంపేటలో బీఆర్‌ఎస్ మహిళా ప్రజా ప్రతినిధులు, నాయకులు గురువారం కూలీలతో కలిసి పత్తి ఏరుతూ ప్రచారం చేపట్టారు. కేసముద్రం మండలంలో మహబూబాబాద్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్ ప్రచారంలో పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవులు ఇచ్చేవారికే మద్దతు

గూడూరు: ఆదివాసీలకు నామినేటెడ్ పదవులు ఇస్తామని ప్రకటించే పార్టీకే మద్దతు ఇస్తామని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఈసం సుధాకర్, పడిగె నాగేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలో గురువారం తుడుందెబ్బ మండల అధ్యక్షుడు బొల్లి సారయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో మొత్తం 3,4000 మంది ఆదివాసీ ఓటర్లు ఉన్నారన్నారు. అయినా ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. జరగబోయే ఎన్నికల్లో ఏ పార్టీ అయితే తమ డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇస్తుందో ఆ పార్టీకే ఆదివాసీల ఓట్లు పడుతాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రేగ వెంకటేశ్వర్లు, పూనెం యాకయ్య, ఎర్రయ్య, వజ్జయ్య, మూతి బద్రి, బుచ్చిరాములు, పొట్టయ్య, రవి, వెంకన్న పాల్గొన్నారు.

నియామకాలు

మహబూబాబాద్ రూరల్ : కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శిగా సూరనేని రామును నియమించినట్లు డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి గురువారం తెలిపారు. జిల్లా పార్టీ కార్యాలయంలో రాముకు నియామకపత్రం అందజేశారు. దీంతోపాటు యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మహబూబాబాద్ మండలంలోని మాధవాపురం గ్రామానికి చెందిన నూకల లింగన్నను నియమించినట్లు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అయ్యప్పరెడ్డి వెల్లడించారు.

ఎస్సీ సెల్ మరిపెడ అధ్యక్షుడిగా రవికాంత్



నియామకపత్రం అందుకుంటున్న రాము

మరిపెడ: మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా బాషిపంగు రవికాంత్ నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు.

వివిధ పార్టీల్లో నాయకుల చేరికలు

పెద్దవంగర: మండలానికి చెందిన బీఆర్‌ఎస్ కీలక నాయకులు హస్తం గూటికి చేరారు. మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ మంత్రి యతిరాజారావు కుమారుడు ఉమ్మడి వరంగల్ మాజీ జెడ్పీఫ్లోర్ లీడర్, ప్రస్తుత సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్‌రావు, జిల్లా రైతుబంధు సభ్యులు జాటోతు నెహ్రూ నాయక్, తొర్రూరు మాజీ జెడ్పీటీసీ కమలాకర్, కొడకండ్ల మాజీ ఎంపీపీ జ్యోతి భర్త వెంకన్న, పోచంపల్లి ఉప సర్పంచ్ శేఖర్‌లు పాలకుర్తిలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి సభలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో చేరారు.

చిన్నగూడూరు: మండలంలోని జయ్యారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు వల్లూరి కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి, కొండా వెంకన్న, బాలకృష్ణ, సుధీర్‌రెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో ఆర్యవైశ్యుల చేరిక

మహబూబాబాద్ రూరల్ : జిల్లా ఆర్యవైశ్య సంఘం ,మండల బాధ్యులతో పాటు అమావాస్య అన్నదాన కమిటీ, జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం బాధ్యులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాళ్ల నరసింహారావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భువనగిరి గిరిధర్ గుప్తా, అమావాస్య అన్నదాన కమిటీ చైర్మన్ సదాశివుడు, సూరయ్య, వేణుగోపాల్, సోమ శ్రీనివాస్ ఉన్నారు.



మహబూబాబాద్ రూరల్ : కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా ఆర్యవైశ్య సంఘం బాధ్యులు

దంతాలపల్లి: బీఆర్‌ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పానోటి బాలాజీ, పెద్దముప్పారం గ్రామ బీఆర్‌ఎస్ నాయకుడు కసిరెడ్డి నవీన్‌రెడ్డి, దంతాలపల్లి మాజీ ఉపసర్పంచ్, వార్డుసభ్యులు బోల్లు శిరిష, వీరన్న ఆధ్వర్యంలో గురువారం 200మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామచంద్రనాయక్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.

నర్సింహులపేట: మండలంలోని వంతడపల బీఆర్‌ఎస్ మాజీ సర్పంచ్ వెలిశాల యాకయ్య ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రామచంద్రునాయక్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పడమటిగూడెంలో 20 మంది, గోపాతండాలో 20 మంది, నర్సింహపురం బంజరలో మాజీ ఎంపీటీసీ భర్త నీలం వెంకన్న, ఉప సర్పంచ్ మారుపంగు వెంకన్న ఆధ్వర్యంలో పలువురు, పెద్దనాగారంలో బీఆర్‌ఎస్ నాయకులు సప్పిడి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు.

బీజేపీలో చేరికలు

గూడూరు: మండలంలోని మట్టెవాడ శివారు సరస్వతినగర్, బ్రాహ్మణపల్లి, ఇప్పల్‌తండాకు చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి జాటోతు హుస్సేన్‌నాయక్ సమక్షంలో చేరారు. మాజీ జెడ్పీటీసీ నాయిని ధర్మారెడ్డి, మేరెడ్డి సురేందర్, వెంకన్న, దేవేందర్‌రావు, రాంబాబు, బొప్పిడి శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న అధికారులు

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలంలోని ఆమనగల్ గ్రామానికి చెందిన కావటి సమ్మయ్య కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందగా ఆయన భార్య, నామిని అయిన కావటి సరితకు ఎల్ఐసీ బీమా చెక్కును ఏబీఎంలు ప్రవీణ్, శ్రీనివాసరావు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ ఏజెంట్ నూకల యాదగిరి, డీఓ జానకిరాం, ఏఓ రవికుమార్, ఏఏఓ హనుమంతు బాబు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి



ప్రమిదలను పంపిణీ చేస్తున్న కమిషనర్

డోర్నకల్: పర్యావరణానికి హాని కలగకుండా ప్రజలు దీపావళి పండుగ జరుపుకోవాలని డోర్నకల్ మున్సిపల్ కమిషనర్ ఎండీ మున్వర్ అలీ కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీపాలు, ప్రమిదల విక్రయ కేంద్రాన్ని గురువారం కమిషనర్ ప్రారంభించి, మాట్లాడారు. ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా, పర్యావరణాన్ని కాపాడుతూ ప్రజలు దీపావళి పండుగ జరుపుకోవాలని కోరారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి



భరత్‌చందర్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న విజయసారథి

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి మురళీనాయక్ గెలుపునకు కృషి చేయాలని డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్, సీపీఐ ఎన్నికల పొత్తు నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ నాయకులను కాంగ్రెస్ నేతలు గురువారం కలిశారు. ఈ సందర్భంగా భరత్‌చందర్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి మాట్లాడారు. మహబూబాబాద్, డోర్నకల్, పాలకుర్తి, ములుగు, ఇల్లందు నియోజకవర్గాల్లో ఉమ్మడి కార్యచరణతో కాంగ్రెస్, సీపీఐ ముందుకు సాగుతుందన్నారు. బి.అజయ్‌సారథిరెడ్డి, ప్రకాశ్ రెడ్డి, రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, పెరుగు కుమార్, నవీన్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ధనలక్ష్మికి సరైన గుణపాఠం తప్పదు

ఎంపీపీ సరోజన

గంగారం : కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమురం ధనలక్ష్మి పార్టీకి వెన్నుపోటు పొడిచి బీఆర్‌ఎస్ పార్టీలో చేరారని, త్వరలోనే సరైన గుణపాఠం తప్పదని గంగారం ఎంపీపీ సువర్ణపాక సరోజన అన్నారు. గంగారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీతో గెలుస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కార్యక్రమంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క కోడలు కుసుమాంజలి సూర్య, గంగారం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెనక పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ధనసరి కమలహాసన్, సర్పంచ్‌లు మద్దెల సాంబయ్య, చేరుకుల సారలక్ష్మి కాంతారావు, ఇర్ప పులక్క, పెనక భారతి, గొల్లపెల్లి తానీషా, మల్లెల రణదీర్, జనగాం రామస్వామి, రాంచందర్, ఈక సత్యం, సునారిబాబు, నర్సయ్య, పెనక సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సరోజన

'పొంగులేటి'ని విమర్శించే స్థాయి హరిసింగ్‌కు లేదు

జెడ్పీటీసీ ఝాన్సీలక్ష్మి

గార్ల: టీపీసీసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని విమర్శించే స్థాయి ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ భర్త బానోత్ హరిసింగ్‌నాయక్ లేదని జెడ్పీటీసీ సభ్యురాలు జాటోత్ ఝాన్సీలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన కోరం కనకయ్య హయాంలో చేసిన అభివృద్ధి శూన్యమని హరిసింగ్‌నాయక్ చేసిన వ్యాఖ్యలు నిరాధారం అన్నారు. గతంలో కోరం కనకయ్య హయాంలో గార్లలో రూ.5 కోట్ల వ్యయంతో సీహెచ్‌సీ, చలి వాగుపై బ్రిడ్జి, 80 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు, గార్ల నుంచి సీతంపేట వయా గంధంపల్లి వరకు బీటీ డబుల్ రోడ్డు నిర్మించారని పేర్కొన్నారు. అనంతరం గుండా వెంకట్‌రెడ్డి మాట్లాడారు. శ్రీనివాసరెడ్డి ఇంటిపై ఐటీ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో ఇల్లందు మాజీ మార్కెట్ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, పీఏసీఎస్ డైరెక్టర్ ఆడెపు వెంకటేశ్వర్లు, సుందర్, పర్తియా, మీరాపకాన్, సురేష్‌యాదవ్, శ్రీను, కోల కుమార్, యాకూబ్‌పాషా, సురేష్, అశోక్, లెనిన్, రవి పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే ఐటీ దాడులు

బయ్యారం: ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ రాష్ట్ర కో–చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇండ్లపై అధికారపార్టీ ఐటీ దాడులు నిర్వహిస్తుందని కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఎస్టీ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు బానోత్ రామునాయక్ అన్నారు. గురువారం బయ్యారంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజురోజుకూ ప్రజల్లో ఆదరణ కోల్పోతున్న అధికారపార్టీ తమ నాయకుల్ని ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేయటం సరికాదన్నారు. ప్రజాక్షేత్రంలో పోరాడే ధైర్యం లేకనే దొడ్డిదారిన బీఆర్‌ఎస్ పార్టీ కుట్రలకు దిగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాందాస్, రవి, సుధాకర్, మంగీలాల్, సత్యం, ఉపేందర్, విక్రమ్, వినోద్, రాంలాల్, భాష్‌సింగ్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : నామినేషన్ వేస్తున్న స్వతంత్ర అభ్యర్థి పోరిక ప్రమీల



బయ్యారం: నామినేషన్ పత్రాలు అందజేస్తున్న ఉషారాణి



నామినేషన్ల దాఖలు

జిల్లాలో గురువారం పలువురు నామినేషన్లు దాఖలు చేశారు. స్వతంత్రులతో పాటు పలు పార్టీల అభ్యర్థులు ఆర్వో కార్యాలయాల్లో నామినేషన్‌లు వేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



మహబూబాబాద్: నామినేషన్ దాఖలు చేస్తున్న కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి రమేశ్



మరిపెడ : నామినేషన్ వేస్తున్న రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి బాదావత్ రాజేశ్

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాల్లో రాణించాలని డీఈఓ రామారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో గురువారం జిల్లాస్థాయి కళా ఉత్సవ్ కార్యక్రమం ప్రారంభమైంది. డీఈఓ హాజరై మాట్లాడారు. ఎంఈఓ పూల్‌చందు, ఏఎంఓ చంద్రశేఖర్ ఆజాద్, కళా ఉత్సవ్ కన్వీనర్ శ్రీరాములు, సుధాకర్, ప్రవీణ్ కుమార్, రవికుమార్, రవీందర్, బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల సందర్శన..

కేసముద్రం: మండలంలోని పెనుగొండ, కేసముద్రంస్టేషన్ జెడ్పీఎస్‌ఎస్‌లను డీఈఓ రామారావు గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్ కోసం ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేయాలన్నారు. కేసముద్రంస్టేషన్ హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. హెచ్‌ఎంలు రాజు,యాదగిరి ఉన్నారు.